Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 74 | Saturday 15.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 74 | శనివారం 15. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

దాడిచేసిన ఉన్మాదిని...

## కఠినంగా శిక్షిస్తాం

యాసిడ్ బాధితురాలి తండ్రికి మంత్రి లోకేశ్ ఫోన్



అన్నమయ్య జిల్లా, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లెకు చెందిన యాసిడ్ బాధితురాలు తండ్రి జనార్ధన్ కు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. ఆయనకు పూర్తి భరోసా ఇచ్చారు. "చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడిచేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం, అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను" అంటూ మిగతా 2 లో

అన్ని ఆధారాలతోనే వంశీని...

## అరెస్ట్ చేశారు

: వంగలపూడి అనిత



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్ పై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వంశీ అరెస్ట్ అక్రమమని వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని... వంశీ అరెస్ట్ సక్రమమేనని చెప్పారు. ఆయన అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందని అన్నారు. అన్ని ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేశారని చెప్పారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి గన్ మ్యాన్ బ్యాగ్ (బ్యాగ్ లో 30 బుల్లెట్ల మేగజీన్ ఉంది) పోవడం దురదృష్టకరమని... ఆయన నిర్లక్ష్యం వల్లే బ్యాగ్ పోయిందని అనిత మిగతా 2 లో

నీళ్ల కోసం మరో పోరాటానికి...

## సిద్ధమవుదాం..

కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం : హరీశ్‌రావు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులకు, ప్రజలకు మిగతా 2 లో

బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం...

# అండగా ఉంటుంది

యాసిడ్ దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్..

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు సీఎం. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధా మిగతా 2 లో



అసలు రాజ్యాంగానికి...

# తూట్లు పొడుస్తున్నారు

వల్లభనేని వంశీ అరెస్ట్ పై తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్ - గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నట్టు ట్వీట్ చేసిన జగన్ - రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ పై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి స్థానం లేకుండా పోయిందని విమర్శించారు. తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడూ, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని జగన్ సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. "మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వ్యవహారంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వాళ్లు ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసు పెట్టించారంటూ ఓ దళిత యువకుడు సాక్షాత్తు జడ్జి ముందు వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ కుట్రను బట్టబయలు మిగతా 2 లో



స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం...

## ముందుకు వెళ్తోంది

కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ



ఒంగోలు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్క శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ. 11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మిగతా 2 లో



బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని...

# నిర్వీర్యం చేసింది

కాంగ్రెస్ ఓటమి ఖాయం.. వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

సంగారెడ్డి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్ల పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మిగతా 2 లో

కూటమి అభ్యర్థుల...

## విజయమే లక్ష్యం : పవన్

ఎమ్మెల్సీ ఎన్నికలకు సమన్వయకర్తలను నియమించిన పవన్ కల్యాణ్
మండలిపై పట్టుసాధిద్దాం
ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేనాని రెడీ
పార్లమెంట్ వారీగా సమన్వయం
సమన్వయ కర్తలను నియమించిన పవన్ కల్యాణ్
ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశం

వెలగపూడి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.. ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ మిగతా 2 లో



# సంపాదకీయం

## ఎగుమతులతో భారత్ చరిత్ర

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు. ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు. 'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది. మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018?2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి. 2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

## అసలు రాజ్యాంగానికి...

చేశాడు. దాంతో తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటికి వస్తున్నాయని తట్టుకోలేక, దాన్ని కూడా మార్చేసేందుకు చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి బెదిరించడం కరెక్టేనా? ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టిలో ఉంది. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?" అంటూ జగన్ ప్రశ్నించారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కల్యాణ మంటపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ ను టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి, తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం అని జగన్ పేర్కొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోనుకోట్ల మంది ప్రజలు చూశారు... మరి చర్యలు ఎవరిపై తీసుకోవాలి?" అని ప్రశ్నించారు. "చంద్రబాబు గారూ... ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు మా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు చేస్తున్నారు... మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటున్నారు... మీరు తగిన మూల్యం చెల్లించక తప్పదు" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## బాధిత యువతికి, ఆమె కుటుంబానికి...

ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.

**హోంమంత్రి అనిత స్పందన..**

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలంలో యువతిపై యాసిడ్ దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్యారంపల్లెకు చెందిన బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. యువతి కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు హోంమంత్రి. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. యాసిడ్ దాడికి పాల్పడిన ఉన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు. కాగా..ప్రేమించలేదనే కారణంగా యువతిపై ప్రేమోన్మాది యాసిడ్‌తో దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బ్యూటిషియన్‌గా చేస్తున్న గౌతమి అనే యువతిపై గౌతమ్ యాసిడ్‌తో దాడి చేశాడు. ముందుగా యువతికి బలవంతంగా యాసిడ్ తాగించిన ప్రేమోన్మాది.. ఆపై ఆమె మొహంపై యాసిడ్ పోశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని మదనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగూరుకు తరలిస్తున్నారు కుటుంబసభ్యులు. కాగా.. యువతిపై యాసిడ్ దాడి చేసిన యువకుడు ప్రీప్లాన్డ్‌గా పురుగులు మందు తాగి మదనపల్లి ఆస్పత్రికిలో చేరాడు. దీంతో నిందితుడు తప్పించుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## కూటమి అభ్యర్థుల...



ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. 3వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే కూటమి పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి.. సీఎం చంద్రబాబు మంత్రులకు, నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

**కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా.. :**

ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించారు.. ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి జనసేన తరపున పార్లమెంట్ నియోజక వర్గాలవారీగా పవన్ కళ్యాణ్ సమన్వయకర్తలను నియమించారు. ఆయా పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలో కూటమి నేతలతో సమన్వయం చేసుకొంటూ, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం అభ్యర్థుల విజయానికి ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు.

**జనసేన సమన్వయకర్తలు వీరే :**

కాకినాడ - తుమ్మల రామస్వామి
రాజమండ్రి - యర్నాగుల శ్రీనివాస రావు
అమలాపురం - బండారు శ్రీనివాసరావు
నరసాపురం - చన్నమల్ల చంద్ర శేఖర్
ఏలూరు - రెడ్డి అప్పలనాయుడు
విజయవాడ - అమ్మిశెట్టి వాసు
మచిలీపట్నం - బండి రామకృష్ణ
గుంటూరు - నయబ్ కమల్
నరసరావుపేట - వద్రాణం మార్కండేయ బాబు

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను...



మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. 2019లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అడుగులు పడ్డాయి. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం.. ఈ సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. వారికి అండగా నిలబడేందుకు నాటి అధికార ప్రజా ప్రతినిధులు సైతం చొరవ చూపలేదు. అయితే ఒకటి రెండు సార్లు మాత్రం విశాఖపట్నం వేదికగా.. నిరసనలు తెలిపేందుకు గత అధికార పార్టీల నేతలు దీక్షకు దిగి మమ అనిపించారు. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అదీకాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం తనదైన శైలిలో ముందుకు వెళ్తోంది.

## దాడిచేసిన ఉన్మాదిని...

మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అక్కడే ఉన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తో కూడా మాట్లాడిన లోకేశ్... బాధితురాలు కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా సూచించారు..

**రాకేష్ చౌదరి మృతిచెందడం నన్ను కలచి వేసింది: మంత్రి నారా లోకేశ్**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కందులవారిపల్లె ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందడం తెలిసిందే. రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఇవాళ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. రాకేష్ చౌదరి ఏనుగుల దాడిలో మృతి చెందడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. "ఏనుగుల దాడిలో మరణించిన కందులవారిపల్లె డిప్యూటీ సర్పంచి రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఉండవల్లి నివాసంలో నన్ను కలిశారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతి చెందడం నన్ను కలచివేసింది. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరనిలోటు. పార్టీ పటిష్టత కోసం ఆయన ఎంతో కృషి చేశారు. రాకేష్ చౌదరి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చాను" అని లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫొటోలను కూడా పంచుకున్నారు.

## అన్ని ఆధారాలతోనే వంశీని...

అన్నారు. ఈ అంశంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. మరో మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, కేసు పెట్టిన వ్యక్తిని బెదిరించడం, కిడ్నాప్ చేయడం వంటి చర్యలు దారుణమని అన్నారు. చంద్రబాబు భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానించారని మండిపడ్డారు. ఆనాటి సీఎం జగన్ అసెంబ్లీలో పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని... దీనికి పురాణాలే సాక్ష్యమని చెప్పారు. తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేశారని, బాబాయ్ పై గొడ్డలి వేటు వేశారని అన్నారు. అమరావతి మహిళలపై దాడులు చేయించారని మండిపడ్డారు.

## నీళ్ల కోసం మరో పోరాటానికి...



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై శుక్రవారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో కోకాపేట లోని తన నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలో చేసే పోరాటం గురించి ఈ సమావేశంలో చర్చించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో, ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. రెండేళ్ల క్రితం 2022 ఫిబ్రవరి 21న నారాయణ్ ఖేడ్‌లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారింది. దీంతో ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు. ఆ దిశగా సంసిద్ధం కావాలని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని...



మండిపడ్డారు. "రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉంది" అని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. "కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా" అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## చికెన్...కర్రీ..... వర్రీ....

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** : చికెన్ కర్రీస్ కాదు.. చికెన్ వర్రీసే ఇప్పుడు ట్రెండీ టాపిక్. చికెన్ తింటే అంతేనా..! గుడ్డు కూడా వెరీ బ్యాడా !! అనే భయాలే ఎటుచూసినా.. కోళ్లే కదా అని తేలిగ్గా తీసుకుంటే మన కిందకీ నీళ్లొచ్చేస్తాయి. ప్రజారోగ్యాలకు ప్రమాదాలు పొంచి ఉంటాయ్. బర్డ్ ఫ్లూ ఎంత లోతుల్లోకెళ్లి కెలికేస్తుందంటే.. లక్షలాది కోళ్లు మృత్యువాత పడి పౌల్ట్రీ రంగం కుదేలైపొయ్యి.. బ్రాండెడ్ చికెన్ కంపెనీల్లోనే వందలాది ఔట్‌లెట్లు మూసుకుపోయేంతలా.. అంత పెద్ద కేఎఫ్‌సీ వాళ్లే చికెన్ రేట్‌కార్డుల్ని మార్చుకునేంతలా.. చివరికి.. పెళ్లిళ్ల డిన్నర్ మెనూల్లో సడన్‌గా కనిపించకుండా పోయేంతలా.. తెలుగురాష్ట్రాల బార్డర్‌లో టెన్షన్లు పుట్టించేంతలా.. అమెరికా హెల్త్ ఎమర్జెన్సీ విధించేంతలా.. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషనే చేతులెత్తేసేంత సీరియస్‌గా మారబోతోంది సిట్యువేషన్..ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా.. కోళ్లకు, వాటి ద్వారా మనుషులకు వ్యాపించే ప్రాణాంతకమైన బర్డ్‌ఫ్లూ వైరస్.. తొలిసారిగా ఇండియాలో 2006లో మహారాష్ట్రలోని నవాపూర్ అనే గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫామ్‌లో బైటపడింది. అప్పటినుంచి ఏటా మన దేశంలో బర్డ్‌ఫ్లూ అలారమ్ మోగుతూనే ఉంది. మహారాష్ట్ర, కేరళ, బెంగాల్, ఒడిషా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 25 సీజన్లలో విరుచుకుపడింది ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా. ఇంతవరకూ బర్డ్‌ఫ్లూ ఫియర్‌తో 90 లక్షల కోళ్లు వధకు గురయ్యాయి. వాటితో పాటు పౌల్ట్రీ రంగానికి వేల కోట్లలో నష్టాలు కూడా. లేటెస్ట్‌గా మళ్లీ దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో మోత మోగిస్తోంది బర్డ్‌ఫ్లూ మహమ్మారి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్నికుదిపేస్తోంది బర్డ్ ఫ్లూ వైరస్..పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, భీమడోలు, కొల్లేరు సమీప ప్రాంతాల్లోని కోళ్లఫారాల్లో మరణ మృదంగం.. చూస్తుండగానే లక్షలాది కోళ్లు కుప్పకూలిపోతున్నాయి. కానూరు, వేల్పూరులో ఏకంగా ఐదు లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. 15 రోజులుగా వణికిస్తున్న అంతుబట్టని వైరస్‌పై కొంత క్లారిటీ ఐతే ఉంది. ఐనా.. కోళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని భోపాల్‌లోని యానిమల్ డిసీజెస్ ల్యాబ్‌కు పంపితే? ఇది మరేదో కాదని.. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా-ఊ5ఔ1 అని తేల్చేశారు. ల్యాబ్ రిపోర్ట్ రాగానే రాజమండ్రిలో అత్యవసర సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ప్రశాంతి. పౌల్ట్రీ ఫామ్ చుట్టుపక్కన కిలోమీటరు దూరం వరకు రెడ్‌జోన్‌గా.. పది కిలోమీటర్లు సర్విలెన్స్ జోన్‌గా ప్రకటించారు. మనుషుల సంచారాన్ని కూడా నియంత్రించారు. బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని తేలిన కోళ్లను బతికుండగానే పూడ్చిపెట్టాలని, కోడిగుడ్లనూ నిర్మూలించాలని ఆదేశాలొచ్చేశాయ్. పూడ్చిపెట్టే ఒక్కో కోడికి 90 రూపాయల చొప్పున పరిహారం కూడా అందిస్తోంది ప్రభుత్వం. లక్షలు పెట్టి దాణా వేసి, పెంచుకున్న కోళ్లు కళ్లముందే నిమిషాల్లో చచ్చిపోతుంటే లబోదిబోమంటున్నారు పౌల్ట్రీ యజమానులు..కొల్లేరు సరస్సుకు వలస పక్షులు ఎక్కువగా రావడం వల్ల వాటి ద్వారా కోళ్లకు వైరస్ వ్యాపించి ఉంటుందా? చనిపోయిన కోళ్లను శాస్త్రీయంగా ఖననం చేయని పౌల్ట్రీ యజమానుల అలసత్వమే కారణమా..? అని ఆరా తీస్తున్నారు. కానీ.. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటేనే బర్డ్‌ఫ్లూ వైరస్ బతికుంటుంది. ప్రస్తుతం సగటున 34 డిగ్రీల పైనే టెంపరేచర్ నమోదౌతోంది కనుక.. బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నియంత్రణలో ఉంటుంది అనేది ఒక భరోసా. కానీ.. ఉమ్మడి గోదావరి జిల్లాలనుంచి పక్కనే ఉన్న ఎన్టీఆర్‌జిల్లాకూ పాకింది బర్డ్ ఫ్లూ. చనిపోయిన కోళ్లను గొయ్యి తవ్వి ఎక్కడికక్కడే పాతిపెట్టేస్తున్న దృశ్యాలైతే హృదయ విదారకం. కొన్నేళ్ల కిందట ఒకసారి బర్డ్‌ఫ్లూ వైరస్ కనిపించింది. కానీ అలా వచ్చి ఇలా వెళ్లిపోయింది. ఈసారి మాత్రం పౌల్ట్రీ పరిశ్రమను నాశనం చేసేదాకా వదిలేలా లేదు. చనిపోయిన కోళ్లను భూమిలో పూడ్చిపెట్టాలి.. లేదా జనావాసాలకు దూరంగా డిస్పోజ్ చేయాలన్నది అధికారుల ఆదేశం. కానీ.. పంటకాలవల్లో పడేస్తూ జనారోగ్యంతో చెలగాటమాడితే..!పశుసంవర్ధక శాఖ ఎంత అప్రమత్తమైనా.. ఎన్ని చర్యలు తీసుకున్నా అధికారుల కళ్లు గప్పి కోళ్లను మాయం చేస్తున్నారు పౌల్ట్రీ ఓనర్లు. పశ్చిమగోదావరి జిల్లాలో కొన్నిచోట్ల బర్డ్ ఫ్లూ వైరస్‌ను గుర్తించిన పౌల్ట్రీల్లోంచి గుట్టుచప్పుడు కాకుండా కోళ్లను తరలిస్తున్నారు. కనిపిస్తే కోళ్లను చంపేస్తారనే భయంతో రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు సర్దేస్తున్నారు. దీంతో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి సులభంగానే జరిగిపోతోంది. అటు.. ముందే మేలుకున్న పొరుగురాష్ట్రం తెలంగాణ సరిహద్దుల్లో 24 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఏపీ నుంచి రవాణా ఔతున్న కోళ్లను తిప్పి పంపుతున్నారు తెలంగాణ రవాణా శాఖ అధికారులు. చెక్ పోస్టుల్లో మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ పూర్తి నిఘా పెట్టారు. బర్డ్ ఫ్లూ పూర్తిగా కంట్రోల్లోకి వచ్చేవరకు ఇలా నిషేధాజ్ఞలు కొనసాగుతాయ్. సో.. కోళ్ల వ్యాన్లకు తెలంగాణలో నో ఎంట్రీ అన్నమాట. ఆ రేంజ్‌లో ఉంది తెలుగురాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ టెర్రర్. గత ఏప్రిల్‌లో అమెరికానూ వణికించింది బర్డ్‌ఫ్లూ. కోళ్ల నుంచి 70 మంది మనుషులకు సోకింది. కానీ.. మనిషి నుంచి మనిషికి బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తుందా.. ప్రజారోగ్యం నిజంగానే ప్రమాదంలో పడుతుందా అనే స్పష్టతైతే లేదు.. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. ఐనా.. బర్డ్‌ఫ్లూ అనగానే ఎందుకంత టెర్రర్.. పౌల్ట్రీ ప్రాడక్ట్స్ తింటే మనకూ బర్డ్‌ఫ్లూ సోకుతుందా.. ?కోళ్ల ఫారమ్‌లో పనిచేసేవాళ్లకు, కోళ్లకు దగ్గరగా మెలిగేవాళ్లకు మాత్రమే బర్డ్‌ఫ్లూ సులభంగా సోకే అవకాశముంది. మరి.. చికెన్ తింటే అంతేనా.. గుడ్డు కూడా వెరీ బ్యాడా !! అనే డౌట్లకు సమాధానమెక్కడ? వైరస్ సోకని కోడి మాంసాన్ని, గుడ్లను బాగా ఉడికించి భేషుగ్గా తినొచ్చు. కానీ.. వైరస్ సోకిన కోడి ఏది.. సోకని కోడి ఏది స్పష్టంగా తెలిసేదెలా..? అందుకే.. కొన్నిరోజుల పాటు చికెన్‌కు దూరంగా ఉండడమే మంచిది. జిహ్వాచాపల్యాన్ని తట్టుకోలేక చికెన్ తింటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే. బర్డ్‌ఫ్లూతో కోళ్లు చనిపోయిన ప్రాంతాల్లో.. పది కిలోమీటర్ల దూరం వరకు చికెన్ షాపులు ఉండొద్దని, చికెన్ గానీ, గుడ్లను కానీ తినొద్దని దండోరా వేస్తున్నారు.

## "వృత్తి విద్యా కోర్సుల తో.....
## ఉపాధి అవకాశాలు"

"పీఎం శ్రీ పాఠశాలలో ఒకేషనల్ ప్రాక్టికల్స్ అసెస్మెంట్"

" వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడం ప్రతి విద్యార్థికి అవసరం"



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 14: పీఎం శ్రీ పాఠశాలలలో విద్యార్థులకు "వృత్తి విద్యా కోర్సులు " చదువు తున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్స్ పరీక్షలను రెండు రోజుల నిమిత్తం పరిశీలించడానికి పరిశీలనా అధికారి మరియు మదింపు అధికారి గా మధ్యప్రదేశ్ రాష్ట్రం, రాయపూర్ పిఎంశ్రీ కార్యాలయం నుండి అజిత్ మిస్త్రా ను నియమించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు ."వృత్తివిద్య – రిటైల్" ప్రాక్టికల్స్ కు సంబంధించి వివిధ అంశాలపై ప్రధానోపాధ్యా యులతో చర్చించిన అనంతరం మొత్తం 147 మంది 10 వ తరగతి విద్యార్థులలో మొదటి రోజు నూరు మంది విద్యార్థుల వృత్తివిద్య రికార్డులు,విద్యార్థులు తయారు చేసిన పోర్ట్ ఫోలియో ప్రదర్శన , విద్యార్థులకు వైవా మొదలు అంశాలను పరిశీలించి,ప్రతి విద్యార్థిని మదింపు చేసి, విద్యార్థులు సాధించిన ప్రగతిని పీ ఎం శ్రీ కేంద్ర కార్యాలయానికి పంపనున్నారు. మిగిలిన విద్యార్థులకు మదింపు రెండవ రోజు కొనసాగిస్తారు .ఈ కార్యక్రమంలో వీరితో వృత్తి విద్య ఉపాధ్యాయులు శివశంకర్, వెంకటేష్,ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు,రాజేంద్ర, వెంకటరమణా రెడ్డి,రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## శివయ్య పండుగకు ....
## తెలంగాణ ముఖ్య మంత్రివర్యులుకు ఆహ్వానం



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: శ్రీకాళహస్తి హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్య మంత్రివర్యులుకు రేవంత్ రెడ్డి కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు , గుడిమల్ల బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేందుకు అధికారిక ఆహ్వానం అందజేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి .

## వేసవికాలం దృష్ట్యా

అంగనవాడి స్కూల్ లకు మంచినీటి క్యాన్లు వితరణ



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: వరదయ్యపాలెం మండలంలోని అంగనవాడి స్కూల్ లకు దాతల సహాయముతో మంచినీటి క్యాన్లు వితరణ కార్యక్రమం 14-2-25 శుక్రవారం బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది దాతలు బిజెపి నాయకులు కేబి గురుదేవ్, ఆర్ మురళి, వాళ్ల సహకారంతో ఈరోజు సిడిపిఓ వారి చేతుల గుండా 65 మంచి నీటి చిన్న క్యాన్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దిలీప్ రాయల్, మాజీ మండల అధ్యక్షుడు వేలూరు పురుషోత్తం, రాష్ట్ర ఓ బి సి మోర్చా కార్యదర్శి సిద్దులయ్య, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాజీ శుభ్రత్నమ్మ, మండల జనరల్ సెక్రటరీ వేలూరు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో
## చదువుకుంటే వారి జీవితం.....
## ఓ కొత్త బంగారులోకం...

ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థి జీవితం కు కొత్త బంగారు లోకంలా ఉంటుందని శతావధాని ఆముదాల మురళి అన్నారు శుక్రవారం సామాజిక సేవ దృక్పథం కలిగిన పైనేని మురళి జన్మదినం సందర్భంగా అమృత భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంగమ్మ గుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పరీక్ష రాసే ప్యాడ్ బోధన సామాగ్రిని విద్యార్థులందరికీ పైనేని మురళి అందించారు అనంతరం శతవధాని ఆముదాల మురళి మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనది చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో సేవాభావంతో విద్యార్థులు మెలగాలి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ఇంట్లో ఖాళీ సమయంలో ఫోన్లు వాడకం తగ్గించాలి అని విద్యార్థులకు పలు సందేశాన్ని ఇచ్చారు.. విద్యార్థులు అందరికీ మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక జిల్లా అధ్యక్షులు తులసి నాదం నాయుడు ప్రధానోపాధ్యాయులు రమేష్ దామోదర్ నాయుడు విజయంద్రనాయుడు ఉపాధ్యాయురాలు పద్మశ్రీ ఉపాధ్యాయులు సురేష్ హిమాచలపతి చాణిక్య త్రిలోక్ లక్ష్మణ్ కుమార్ సరోజ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పి సి ఆర్ పాఠశాల విద్యార్థులకు.....
## కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14:చిత్తూరు జిల్లా జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పి సి ఆర్ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్... శుక్రవారం చిత్తూరు జిల్లా కేంద్రం లో పి సి ఆర్ హైస్కూల్ లో జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యం లో 263 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించ గా.. లోపాలు గుర్తించిన 20 మంది విద్యా ర్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్... చిత్తూరు నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమ లత,చిత్తూరు ఉప మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,..ఈ కార్యక్రమం లో జిల్లా అందత్వ నివారణ సంస్థ డిపిఎం అర్పిత,పి సి ఆర్ హై స్కూల్ హెచ్ఎం పూర్వాని, ఇతర సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు,ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి జయంతిని .....
## పురస్కరించుకొని నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామో దరం సంజీవయ్య జయంతిని పురస్కరిం చుకొని నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్... చిత్తూరు జిల్లా సచివాలయంలో పాత గ్రీవెన్స్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి ఉత్సవాలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొని దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, చిత్తూరు నగర ఉప మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ కె. మోహన్ కుమార్, తదితరులు...ఈ కార్యక్రమంలో జిల్లా అధి కారులు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధి కారి చెన్నయ్య,డీఈఓ వరలక్ష్మి, జిల్లా గిరి జన సంక్షేమ అధికారి మూర్తి,కలెక్టరేట్ ఏ ఓ కుల శేఖర్,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్,ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూమి ఇళ్ల స్థలాలు సమస్య.....
## అసైన్మెంట్ కమిటీ వేయాలి. సిపిఐ డిమాండ్.




వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గంలోని భూ సమస్యలు పరిష్కరిం చాలని సూళ్లూరుపేట ఆర్డీవో కి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భం గా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సత్యవేడు వరదయ్య పాలెం బుచ్చినాయుడు కండ్రిగ, కెవిబిపురం, పిచ్చాటూరు నారాయ ణవనం నాగలాపురం మండలాలలో ఇళ్ల స్థలాలు. భూ సమస్య పరిష్కా రం కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలు మండల తహసీల్దార్ ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అనేక ఆందోళనకు పూనుకున్న సమస్యలు పరిష్కారానికి అధికారులు ముందు కు రావడం లేదని చిన్ని రాజు ఆవేద న వ్యక్తం చేశారు. అందుకే ప్రజాస్వా మ్య వ్యవస్థలో అన్ని రాజకీయ పార్టీ లకు ప్రాతినిధ్యం ఉన్న అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తూ ఉందని ఆయన అన్నారు. జిల్లా తూర్పు మండలాల్లో స్థానికిత రులు అనర్హులు డబ్బులు ఉన్న పెత్తం దారులు వందలాది ఎకరాలు తమ గుప్పెట్లో ఉంచుకొని నిరంతరం శ్రమిస్తూ వ్యవసాయం ఆధారంగా బ్రతికేటటువంటి వ్యవసాయ కూలీలు పేద రైతులకు భూమి లేకుండా పోయిందని అందుకు కారణం రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి అక్రమాలకు పాల్పడి దొడ్డిదారిన రాజకీయ పలుకుబడి కలిగిన వారికి భూమి ధారా దత్తం చేశారని అనేక గ్రామాలలో పేదలను సమీకరించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాలు ప్రజలకు పంచడం జరిగిందని ఆయన తెలియజేశారు రెవెన్యూ వ్యవస్థలో ఉన్న సాంకేతిక లోపాలను అడ్డుపెట్టుకొని భూదాహం కలిగిన పెత్తందారులు కొంతమంది రెవెన్యూ అధికారులకు ధన ఆశ చూపెట్టి భూములను కబ్జా చేస్తున్నారని ప్రజల నుండి ఎన్నుకో బడుతున్న ప్రజా ప్రతినిధులు సర్పంచ్ నుండి ఎమ్మెల్యే వరకు భూముల విషయంలో శ్రద్ధ చూపించి ప్రజలకు ఇళ్ల స్థలాలు సాగు భూములు దక్కేటటు చూడాలని చిన్ని రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య కనవ న%శీ%బేడు సర్పంచి పరంధామయ్య. శంముగం బాబు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ అవకతవకలపై విచారణ అధికారుల్లో వణుకు



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: శ్రీకాళహస్తి గత ప్రభుత్వం హాయంలో ఎంపెడు గ్రామంలో జరిగిన హౌసింగ్ అవకతవకలపై అధికారులు విచారణ చేపట్టారు. శుక్రవారం విచారణకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు, వారి సిబ్బంది హాజరయ్యారు. గ్రామమునందు టిడిపి నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి గ్రామస్తులతో కలసి లబ్ధిదారులైన వారి ఇళ్లకు వెళ్లి విచారించగా చాలావరకు పాత ఇళ్లకే బిల్లులు పెట్టి నిధులు స్వాహా చేసినట్టు, ఇళ్లు లేని ఇండ్లకు వేరే వాళ్ళ ఇండ్లు జియో ట్యాగ్ చేసి ఆ నిధులు కూడా గ్రామ వైసీపీ నాయకులు స్వాహా చేసినట్లు లబ్ధిదారులు తెలిపారు. విచారణ బృందం వివరణ మొత్తం తీసుకుని పిడికి తెలుపుతామని వెళ్లారు. గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో అధికారులు అవతవకలకు పాల్పడినట్లు లబ్ధిదారులు తెలుపడంతో అధికారులు ఆ దిశగా విచారణ సాగిస్తున్నారు. ఎంపెడు గ్రామంలో జరిగిన హౌసింగ్ అవకతవకలపై విచారణకు అధికారులు రావడంతో గత ప్రభుత్వం హయాంలో అవకతవకలకు పాల్పడిన అధికారుల్లో వణుకు మొదలైంది. హౌసింగ్‌లో నిధులు స్వాహా చేసిన నాయకులపై అందుకు సహకరించిన అధికారులపై కలెక్టర్, పిడీ తగు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు లబ్ధిదారులు అందరు విచారణకు వచ్చిన అధికారులకు విన్నవించుకున్నారు. మరి అధికారులు గత ప్రభుత్వ హాయంలో జరిగిన హౌసింగ్ అవుతవకులపై ఏ మేరకు వాస్తవాలను ప్రజల ముందు పెడతారో వేచి చూడాల్సి ఉంది.

## గ్రామ సచివాలయాన్ని ...
## ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ సుధాకర్ రావు



కల్లూరు,గోదావరి విలేఖరి,ఫిబ్రవరి 14 : గ్రామ సచివాలయాలను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పులిచెర్ల మండలం దేవళం పేట, కల్లూరు గ్రామ సచివాలయాలను శుక్రవారం డిపిఓ తనిఖీ చేశారు.తొలుత దేవళం పేట సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక ,రికార్డులను పరిశీలించారు. సిబ్బంది విధుల పట్ల సమర్థవంతంగా ఉండాలని అన్నారు. అనంతరం కల్లూరు గ్రామ సచివాలయాలు, డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిగా సంపద తయారీ ఆదాయం తదితర వాటి గురించి డిపిఓ కు ఈ వో నాగరాజు వివరించారు. కేంద్రం చుట్టూ 15వ ఆర్థిక సంఘం నిధులనుంచి పెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిపిఓ, ఈవోను ఆదేశించారు. పరిసరాలు పరిశు భ్రతగా ఉంచాలని నిర్లక్ష్యం వహించరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సురేష్, రేణుక,సచివాలయ సిబ్బంది లోకేష్,భరత్ కుమార్,రోహిణి,చరీనా, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, సి ఓ లు .రమణి,ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డీ శేఖర్ కుటుంబాన్ని....
## పరామర్శించిన నూకతోటి రాజేష్



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: దివంగత దొడ్డి పోలమ్మ మృతికి సంతాపం..నివాళులు అర్పించిన నేతలు 10టీవీ రిపోర్టర్ దొడ్డి శేఖర్ తల్లి గారు దొడ్డి పోలమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె మృతి పట్ల నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ నూక తోటి రాజేష్ మరియు వైసిపి నేతలు సంతాపం తెలిపి ఆమెకు నివాళులు అర్పించారు. శుక్రవారం అక్కిసం పాలెం లోని వారి స్వగృహానికి చేరుకున్న వైసిపి నేతలు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ బొప్పన తిలక్ బాబు మాజీ సర్పంచ్ చిన్నా ,బందిల సురేష్ నియోజవర్గ యువజన అధ్యక్షుడు వినోద్ యాదవ్ సర్పంచులు దుడ్డు వేణు, దీప నరేంద్ర , రమణ, స్థానిక నాయకులు గిరిరెడ్డి శ్రీనురెడ్డి, ప్రభాకర్ ,మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై ....
## స్పందించిన కార్యదర్శి సురేష్



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 14: గ్రామస్తులు బోరు మరమ్మత్తు చేయాలని కార్యదర్శి కి విన్నవించుకున్నారు.. విన్నపం అందుకున్న కార్యదర్శి తక్షణమే స్పందించి బోరు మరమ్మత్తు చేయించారు. తక్షణమే సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు సంతోషపడుతున్నారు. వివరాల్లోకెళ్తే పులిచెర్ల మండలం పాలెం పంచాయితీ తుడుము వారి పల్లె లో చేతిబోరు మరమ్మతుకు గురైంది. విద్యుత్ సరఫరా లేని సమయంలో గ్రామస్తులు చేతిబోరు ఉపయోగిస్తుంటారు. చేతి బోరు మరమ్మత్తు కావడంతో ఒక్కొక్కసారి ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సురేష్ కు విన్నవించారు. సమస్యను గుర్తించిన కార్యదర్శి సురేష్ వెంటనే మండల బోర్ మెకానిక్ షౌకత్ కు సమాచారం ఇచ్చి బోరును మరమ్మత్తు చేయించారు. దీంతో చేతి పంపు సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు కార్యదర్శి సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులందరికీ ప్రత్యేక గుర్తింపు.....
## సంఖ్య కార్డులు ఇవ్వాలి



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 14: రైతులు అందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయించందని పుంగనూరు నియోజకవర్గ వ్యవసాయ శాఖ ఏ డి ఎ. శివ కుమార్ అన్నారు.పులిచెర్ల మండలం మంగళంపేట. పులిచెర్ల రైతు భరోసా కేంద్రాలను ఏడిఏ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రత్యేక గుర్తింపు సంఖ్య కోసం రైతులు తమ భూమి ఆన్లైన్ వన్ బి. ఆధార్ కార్డు. ఆధార్ కార్డుకు లింకు చేసిన సెల్ ఫోన్ నెంబర్ వివరాలు తీసుకొని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని అన్నారు. ఈ గుర్తింపు సంఖ్యతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు రైతులకు అందేందుకుఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని అందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ కోరారు.

## విద్యార్థులు తరగతి బోధనతో పాటు.....
## క్షేత్రస్థాయి పర్యటనతో విజ్ఞానాన్ని
## పెంపొందించవచ్చు

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 14: విద్యార్థులకు తరగతి గదిలో బోధన తోపాటు క్షేత్రస్థాయి పర్యటన తో విజ్ఞానని మరింత పెంపొందించుకోవచ్చునని సైన్స్ ఉపాధ్యాయులు వేణుగోపాల్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనల భాగంగా పాతపేటలో పర్యటించారు .ఈ సందర్భంగా గ్రామంలో సాగుచేసిన వేరుశనగ పంట. డ్రిప్ ద్వారా సాగు విధానం తదితరు వాటిని రైతు నుంచి తెలుసుకొని అవగాహన పెంపొందించుకున్నారు. వివిధ జంతువుల నుంచి పంటలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్ విధానం గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు వేణుగోపాల్ వేరుశనగ పంట సాగు విధానంపై సమగ్రంగా వివరించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.



## ఎస్ఆర్ పురం మండల కార్యాలయంలో....
# త్రాగునీటికి మోక్షం..



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి14: ఎస్ ఆర్ పురం మండల కార్యాలయం ఆవరణంలో త్రాగునీటికి మోక్షం వచ్చిందని ఎస్ఆర్ పురం మండల ఎంపీడీవో మోహన మురళి తెలిపారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండల కార్యాలయం ఆవరణంలో నూతన త్రాగునీటి బోరు వేగా నీరు పుష్కలంగా రావడంతో మండలాధికారుల ఉత్సాహంతో సంతోషం వ్యక్తం చేశారు గతంలో త్రాగునీరు బోరు లేకపోవడంతో మండల కార్యాలయం ఉన్న వివిధ శాఖల కార్యాలయాలకు నీరు లేక అధికారులు సిబ్బంది ఇబ్బంది పడుతూ ఉంటే ఎస్ఆర్ పురం ఎంపీడీవో మోహన మురళి తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై నూతన బోరు వేయడంతో త్రాగునీరు ఎక్కువ రావడంతో అన్ని కార్యాలయాలకు నీరు పుష్కలంగా సప్లై చేసుకోవచ్చని తెలిపారు కొత్త బోర్ లో మీరు ఎక్కువ రావడంతో మండలాధికారులు మండల కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పథకాల లబ్ధికి ....
# విశిష్ట రైతుగా నమోదవ్వండి



వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు అందే పథకాల కొరకు విశిష్ట రైతుగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రాజ్యలక్ష్మి తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు నాగపద్మిని ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోనుమాకులపల్లి గ్రామంలో రైతు విశిష్ట సంఖ్య పొందడం వల్లా కలిగే ప్రయోజనాలపై శుక్రవారం అవగాహన కల్పించారు.రైతు విశిష్ట సంఖ్య పొందడానికి భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డ్, ఆధార్ తో అనుసందనమైన మొబైల్ నెంబరు తీసుకురావాలన్నారు.ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య రైతు గుర్తింపు సంఖ్యగా వ్యహరిస్తుందనీ, తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రైతు పథకాలకు వర్తిస్తుందని తెలిపారు.రైతు సేవా కేంద్రంలో ఈ నెల 27వ తేదీలోపు రైతులు విశిష్ట సంఖ్యను పొందాలని సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

## కుప్పంలో దామోదర్ సంజీవయ్య ....
# జయంతి వేడుకలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14 : కుప్పం పురపాలక సంఘం కార్యాలయం నందు ఫ్లోర్ లీడర్ జిమ్ దాము ఆధ్వర్యంలో దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంజీవయ్య ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, నాయకులు గిరిప్రసాద్, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ప్రాంగణ నియామకాలు




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: ద్రావిడ విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ద్వారా న్యూ కాంప్లెక్స్ నందు ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ నియామకాల నందు బెంగళూరు నగరంలోని రోమన్ సాంకేతిక ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ పాల్గొన్న నున్నట్టు తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 11 గంటలకు నియామకాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని బీకాం, బీబీఏ, ఎంబీఏ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విశ్వవిద్యాలయ అధికారులు సూచించారు.

## సర్పంచి బండి శశి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ...
# వీధిలైట్ల మరమ్మతులు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీలో స్థానిక సర్పంచి బండి శశి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో వీధిలైట్లను రిపేర్ చేయించడం జరిగినది.

# ఆ నలుగురి రాక కీలక పాత్ర

## జడ్పీటీసీల ప్రవేశంతో పెరిగిన బలం- టీడీపీలో చేరి నేటికి ఏడాది

## బొజ్జల గెలుపు మెజారిటీలో ప్రముఖ భూమిక



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: శ్రీకాళహస్తి ప్రతిపక్ష పార్టీలు పుంజుకో కుండా కక్ష సాధింపు చర్యలు వ్యక్తిగత విషయాల్లోకి అడుగులు.దారి తప్పించ డానికి తప్పుడు కేసులు ఇలా ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని గడ్డు పరిస్థితులు గత ప్రభుత్వంలో నెలకొన్నాయనే చెప్ప వచ్చు. ఈ స్థితిలో సొంత పార్టీలో కూడా నచ్చని ఈ పరిణామాలు కనుమరుగైన హుందాతనంతో విసుగు చెందారా నలు గురు. సరిగ్గా ఎన్నికలకు రెండుమూడు నెలల ముందు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చారు. అప్పుడే సొంత పార్టీ నుంచి ఒత్తిడి, హెచ్చరికలు జారీ అయ్యాయి. అవన్నీ లెక్కచేయక అభివృద్ధి, హుందా రాజకీయాలే ముఖ్యమని భావించి బొజ్జల వారసత్వాన్ని బలపరచడమే లక్ష్యంగా బయటకొచ్చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నియో జకవర్గ టిడిపి ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ నలుగురు పసుపు కండువా కప్పుకున్నారు. వారే శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండ లాలకు చెందిన జడ్పీటీసీ సభ్యులు కె.సుబ్బారెడ్డి, పి.అర్చనాదేవి, తిరుమల య్య, తొట్టంబేడు మాజీ జడ్పీటీసీ పన్నీరు కాల్వ వెంకటాచలం. టీడీపీ తీర్థం పుచ్చు కున్ననాటి నుంచే వారి వారి మండలాల్లో ఎత్తులకు పైఎత్తులు వేసి కూటమి అభ్యర్థి బొజ్జల గెలుపు కోసం చాపకింద నీరులా పనిచేశారు. పాత పార్టీలోని తమ అనుచర గణాన్ని, సహకరులను కూడా తమ వైపున కు తిప్పుకుని బయటకు కనిపించని శక్తులై పనిచేస్తూ వచ్చారు. ఈ సమయంలో రావాల్సిన ఎన్నికలు రావడంతో బరిలోకి దూకేశారు. బహిరంగ ప్రచారాల్లో దూసు కెళ్లారు. అనుభవాన్ని ఉపయోగించి కూట మి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారని చెప్పవచ్చు. పాత పార్టీ వారినే కాక కొత్త పార్టీలోని వారితో కలిసి మెలిసి పనిచేసి ప్రముఖ భూమిక పోషించి బొజ్జల గెలుపు, నియోజకవర్గ చరిత్రలో 43 వేల పై చిలుకు మెజారిటీతో తమ ఆశయం గెలిచిందని టిడిపికి కంచుకోట అయిన శ్రీకాళహస్తిలో తిరిగి టిడిపి జెండా ఎగరవేసామని సంబ రపడిపోయిన ఆ నలుగురు టీడీపీ ప్రవేశం చేసి నేటికి ఏడాది అయిన సందర్భంగా గత అనుభూతులను గుర్తుకు తెస్తూ టిడిపి శ్రేణులు పలువురు వారికి అభినం దనలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయతీ లలో....
# స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలి.
## ఎంపీడీవో మోహన్ మురళి



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి14:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు జిల్లా కలెక్టర్, చిత్తూరు వారి సూచనలు మేరకు, 15.వ తేదీ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం అన్ని కార్యాలయాలలో మూలం, వనరు పేరుతో జరుపుకోవాలని ఎస్ఆర్ పురం ఎంపీడీఓ మోహన మురళి తెలిపారు. ఈ సందర్భం గా ఎంపీడీఓ మోహన్ మురళి మాట్లాడు తూ " అన్ని కార్యాలయాలలో లోపల, బయట, పరిసరాలు శుభ్రం చేసుకోవాల న్నారు. బల్లలు, తలుపులు, కిటికీలు, పైకప్పు, రికార్డు గది, టాయిలెట్లు మొత్తం శుభ్రపరచాలని, ఆఫీస్ గోడలపైన, పైకప్పు మీద పెరిగిన మొక్కలను తొలగించాల న్నారు. టాయిలెట్లును శుభ్రం చేసుకో వడమే కాకుండా, అవసరమైతే మరమ్మ తులు చేయించి, వినియోగానికి ఇబ్బంది లేకుండా చూడాలని వివరించారు. నీటి సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఆఫీసు లోపల ఇండోర్ మొక్కలు, బయట అవు ట్డోర్ మొక్కలు ఏర్పాటు చేసి, సంరక్షించా లన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యకలా పాలు శ్రమదానం ద్వారా చెత్త దిబ్బలను శుభ్రపరచి, తిరిగి ఆ ప్రదేశంలో చెత్త వేయ కుండా మొక్కలు నాటే కార్యక్రమాలు చేప ట్టాలని పేర్కొన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు అవసరమైన భద్రతా కిట్లు, ఉపకరణాలు అందజేయాలనీ, గ్రీన్ అంబాసిడర్లకు చెత్త ను వేరు చేయడం, సేకరణపై అవగాహన కల్పించాలని కోరారు.ఇల్లు,షాప్స్, సంస్థలు, పాఠశాలలు మొదలైన ప్రదేశాలలో ఏర్పడే చెత్తను 3 రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించి అలవాటు చేయాలని తెలిపారు. ఈ విషయాలు అర్థమయ్యేలా ప్రదర్శన పద్ధతి లో బహిరంగ ప్రదేశాలలో చేసి చూపిస్తూ, అవగాహన కల్పించా లన్నారు. ర్యాలీలు, మైక్ ద్వారా ప్రకటిస్తూ, దండోరాలు, ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# రోగుల సౌకర్యార్థం ఆసుపత్రిలో మరిన్ని వసతులు
## ఆసుపత్రి సౌకర్యాలపై అధికారులతో ఎమ్మెల్యే ఆరా



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14 :పలమనేరు వంద పడకల ఆసుపత్రి లో రోగుల సౌకర్యార్థం మరిన్ని వసతులు కల్పించాల్సిన అవసరముందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో ఆసుపత్రి కమిటీ మరియు సిబ్బందితో శుక్రవారం ఆయన సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా రోగులు వారి సహాయకులకు ప్రస్తుతం ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలతో పాటు వసతులను కల్పించాల్సి ఉందని ఇంకా అవసరమైన ఏర్పాట్లు ఏవేవి ఉన్నాయని ఆయన వివరాలు తీసుకున్నారు. ఆక్సిజన్ పైపులైను, లిఫ్ట్ ఏర్పాటు,10 స్ట్రక్చర్లు, బ్యాక్ రెస్ట్ బెడ్లు, రోగుల సహాయకుల కొరకు బెంచీల ఏర్పాటు, దోమల బెడద లేకుండా కిటికీలకు మెష్ లు, 34 పరుపులతో పాటు కంప్యూటర్, ప్రింటర్ల అవసరమున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఇక అదే విధంగా ఆసుపత్రి ఆవరణలో తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందేలా క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతమున్న నిధులతో రోగులకు మొదటి ప్రాధాన్యత అవసరాలు ఉన్న వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. మిగిలిన సౌకర్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసుకుందామని దాంతోపాటు స్థానికంగా దాతల సహకారంతోనూ కొన్నింటిని పూర్తి చేసుకుందామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతా రాణి, ఆసుపత్రి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ తో పాటు పలువురు వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## యువతిపై ప్రేమోన్మాది దాడిని....
# ఖండించిన మాజీ శాసనసభ్యులు
## చింతల రామచంద్రారెడ్డి





పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: అన్నమయ్య జిల్లా పీలేరు నిందితునిపై కఠిన చర్యలకు డిమాండ్ గుర్రంకొండ మండలం, పేరంపల్లి గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడిని శ్రీ చింతల రామచంద్రారెడ్డి ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత యువతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో ప్రభుత్వ వైఫల్యం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇకనైనా మహిళల భద్రతపై దృష్టిసారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దోమల నివారణతోనే ....
# అంటువ్యాధుల నియంత్రణ



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: దోమల నివారణతోనే అంటువ్యాధుల నియంత్రణ సాధ్యమని పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణ పరిధిలో జరుగుతున్న దోమల నియంత్రణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటువ్యాధులకు కారణమైన దోమల నియంత్రణకు వారంలో రెండు రోజులు దోమల మందును పట్టణ పరిధిలో పిచ్చికారి చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పనులను బుధ, శుక్రవారాలలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దోమల నియంత్రణకు ప్రజలు సైతం సహకరించాలని కోరుతూ, ముఖ్యంగా నివాస ప్రాంతాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలోని చెత్తను చెత్త వాహనాలకు అందించి పురపాలక సంఘం సిబ్బందికి సహకరించాలని సూచించారు.

# ఉత్తమ లోగోకు పదివేలు




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: ఉత్తమ లోగోకు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందివ్వనున్నట్టు కడా అధికారులు తెలిపారు. తదేకం ఫౌండేషన్, కడా ఆధ్వర్యంలో కుప్పం టూరిజం అభివృద్ధికి లోగో డిజైన్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కావున ఔత్సాహిక అభ్యర్థులు కుప్పం టూరిజం అభివృద్ధి కోసం ఒక లోగో, క్యాప్షన్ ను తయారు చేయవచ్చని, వారు తయారుచేసిన లోగో, క్యాప్షన్ ను పిడిఎఫ్ ఫార్మాట్లో వాట్సాప్ ద్వారా గాని, మెయిల్ ఐడికి గాని పంపించవలసి ఉంటుందన్నారు. తమకు అందిన లోగోలలో అత్యుత్తమమైన ఒక లోగోకి పదివేల రూపాయలు నగదు బహుమతి తదేకం ఫౌండేషన్ వారిచే అందించబడుతుందని తెలిపారు. కావున ఔత్సాహిక అభ్యర్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ఎంపీ, ఎమ్మెల్యేల ఉద్ఘాటన- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, మురళీ మోహన్

చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 14: అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, చిత్తూరు ,పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్ మురళీమోహన్ లు తెలిపారు.చిత్తూరు నియోజకవర్గంలోని 14 వ డివిజన్లో 9.90 లక్షలు, 21 వ డివిజన్, కుక్కల పల్లె, గాండ్ల కొత్తూరులో 4.99 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, అలాగే చిత్తూరు, మురకం బట్టు ప్రధాన కూడలిలో 10 లక్షల ఎన్ సీఏపీ నిధులతో చేసిన అభివృద్ధి, సుందరీకరణ పనులను శుక్రవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కిరికిరి మురళీ మోహన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, గ్రామాలకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేదన్నారు. అంతేకాకుండా అప్పటి వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అభివృద్ధి పరంగా ఎంతో వెనకబడిఃదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐతే ఆర్థిక లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ను , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ప్రగతి వైపు నడిపించేందుకు కంకణం కట్టుకున్నారని. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలన్న ధృఢ సంకల్పంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే మౌలిక వసతుల కల్పనకు, విద్యా, ఉపాధి వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముదా, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత. నగర కమిషనర్ నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,టిడిపి సీనియర్ నేతలు చంద్రప్రకాష్, కార్పొరేటర్ అశోక్,14 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు మధుబాబు, 21వ టిడిపి అధ్యక్షులు లక్ష్మీపతి నాయుడు, చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, యాదవ సాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ తదితర నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036